

..2వ పేజీలో

## ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాం

- ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జనవరి : 31 బుధవారం సంపుటి : 28 సంచిక : 24


## బాలినేని బయటకు వెళితే...



# కెపి కి సీటు కన్ఫర్మ్

- బాలినేని చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు



అగ్ని న్యూస్,మార్కాపురం:ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వైకాపా ను వీడి పోతున్నారా? అవుననే అంటున్నారు ఆయన సన్నిహితులు. బయటకు పోతే ఏ గూటికి చేరుతారనే ప్రశ్న వస్తే.. జనసేన చేరవచ్చనే సమాధానం వస్తుంది. బాలినేని శ్రీనివాసరెడ్డి వైకాపా ను వీడి బయటకు వెళితే, మార్కాపురం సీటు సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కే దక్కే అవకాశం ఉంది. ..2వ పేజీలో



# వైసీపీ కి బాలినేని గుడ్ బై?

☛ మాగుంటకు సీటు లేదని తేల్చి చెప్పిన వైసీపీ పెద్దలు

అగ్ని న్యూస్,అమరావతి : మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దాదాపువైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి బైబై చెప్పే సమయం ఆసన్నమైందని చెప్ప వచ్చు. మాగుంటకు ఒంగోలు ఎంపీ సీటు లేకపోతే తనకు ఫోన్ చేయవద్దని వైసీపీ పెద్దలకు బాలినేని స్పష్టం చేసినట్లు సమాచారం.సీఎం పిలిచినా రాను అని ఖరాఖండిగా చెప్పినట్లు కూడా బాలినేని అనుచరులు చెబుతున్నారు. సోమవారం సీఎంఓ కార్యాలయానికి వచ్చిన బాలినేని,సీఎంబిజీగా ఉన్నారని, కలవడం కుదరదని చెప్పడంతో వెనుతిరిగి పోయారు. మంగళ వారం బాలినేనికి, సీఎంఓ నుంచి కబురు వచ్చింది, ..2వ పేజీలో

# ఆ పత్రిక అబద్దాల విష పుత్రిక

- క్లస్టర్ ఇంచార్జ్ కందుల




అగ్ని న్యూస్, మార్కాపురం: అధికార పార్టీ కి చెందిన పత్రిక మా కుటుంబం పై తప్పుడు కథనాలు రాయడం పట్ల టీడీపీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పట్టణంలోని కంభం బస్టాండ్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుల ప్రెస్ మీట్ నిర్వహించారు.మా కుటుంబం గురించి వండి వార్చి అసత్యపు రాతలు రాశారని తమ కుటుంబం అంతా ఒక మాట మీదే ఉన్నామని రామిరెడ్డి తెలిపారు. మా మిత్రపక్షమైన జనసేనకు మాకు విభేదాలు సృష్టించాలని ఆ పత్రికలో అబద్ధాలు రాశారని, గత 20 సంవత్సరముల నుండి అన్న కందుల నారాయణరెడ్డి మార్కాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలా ఉన్నారని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అన్న నారాయణరెడ్డి అని తామంతా అన్న కోసం ప్రతి ఒక్కరం సమిష్టిగా కష్టపడుతున్నామని ..2వ పేజీలో

## మహాత్మునికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే



అగ్ని న్యూస్,మార్కాపురం: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల మహాత్మా గాంధి విగ్రహానికి శాసనసభ్యులు కే పి నాగార్జున రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ అంజమ్మ(శ్రీనివాస్ , మాజీ ఏ ఏం సి వైస్ చైర్మన్ శేషయ్య ,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,ఇంఛార్జిలు,ముఖ్య నాయకులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా పోటీల విజేతలకు బహుమతుల అందజేత




అగ్ని న్యూస్,మార్కాపురం: క్రీడా ప్రాధికారసంస్థ అధ్వర్యంలో ఆడుదాంఆంధ్ర ఇది అందరి ఆట ముగింపు కార్యక్రమం లో భాగంగా మహిళల క్రికెట్ లో విజేతలుగా నిలిచిన 3సచివాలయం వారికి, తర్లుపాడు,పొదిలి విజేతలుగా నిలిచిన తదితరులకు మెడల్స్, కప్ ను టీమ్ సభ్యులకు శాసనసభ్యులు కే పి నాగార్జునరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్,కౌన్సిలర్లు,ఇంఛార్జిలు, కొ ఆప్షన్ సభ్యులు, కమిషనర్ రవీంద్ర, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాం - ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం:గత నాలుగున్నర సంవత్సరాల తన పదవీ కాలంలో ఆర్య వైశ్యులకు తగినప్రాధాన్యత ఇచ్చానని మార్కాపురం శాసనసభ్యుడు నాగార్జున రెడ్డి అన్నారు.మంగళవారం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పానుగంటి మురళి, డైరెక్టర్లు ఊటుకూరి సురేష్, చక్క సత్యనారాయణ లకు అవకాశం కల్పించిన సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు ఆయనను కలసి ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ గా అవకాశం కల్పించామన్నారు. దేవస్థానంలో నాలుగు గోపురాల నిర్మాణానికి భక్తులసహకారంతో 12. 5 కోట్ల రూపాయలు విరాళాలు వచ్చాయని అందులో సుమారు ఏడు కోట్ల రూపాయలు ఆర్య వైశ్యులు విరాళాలు గా అందజేశారన్నారు. మున్సిపల్ చైర్మన్ గా ఆర్య వైశ్యులకు అవకాశం కల్పించామని, అలాగే గత మూడు సార్లుగా మార్కెట్ యార్డు నందు ఆర్య వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించామన్నారు. వెలిగొండ ప్రాజెక్టురెండు టన్నెల్స్ పూర్తి అయ్యాయని, వచ్చే సీజన్ నాటికి ఈ ప్రాంతానికి వెలిగొండ జలాలు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మార్కాపురం పట్టణానికి మెడికల్ కాలేజ్ మంజూరు చేయడంపట్టణ అభివృద్ధికి నిదర్శనం అన్నారు. వచ్చే ఏడాదికి మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయి తరగతులు జరుగుతాయని, ఫలితంగా వచ్చే పదేళ్లలో మార్కాపురం పట్టణం మెడికల్ హబ్ గా రూపొందుతుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో ఆర్య వైశ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ తోపాటు మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్ లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ శేషగిరిరావు, ఆర్యవైశ్య నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ కొత్త కృష్ణ, రామడుగు శ్రీనివాసులు, జవ్వాజి గుర్నాధం, బచ్చు జనార్దన్, పూటుకూరి రామకృష్ణ, పెరుమాళ్ళ సురేష్, వాసవి క్లబ్ నాయకుడు వెంకటేశ్వర్లు, పోలేపల్లి లక్ష్మీనారాయణ, ఎక్కలి శేషగిరి రావు, సోమిశెట్టి శ్రీనివాసులు, రామడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి బాలినేని గుడ్ బై?

అయితే మాగుంట వ్యవహారం తేలిస్తేనే, వస్తానని బాలినేని కరాఖండిగా చెప్పారని సమాచారం. దీంతో సీఎంఓలో మాగుంట అంశాన్ని తేల్చి చెప్పిన వైసీపీ పెద్దలు,నెల్లూరు, ఒంగోలు కొత్త ఇన్‌ఛార్జ్ గా చెవిరెడ్డిని నియమిస్తున్నామని బాలినేనికి స్పష్టం చేసినట్లు సమాచారం.ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి పోటీ చేస్తున్నారని హైకమాండ్ చెప్పిందని పార్టీ వర్గాలు తెలిపాయి.వైసీపీ పెద్దలపై బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ విజయవాడ నుంచి హైదరాబాద్ బయల్దేరి వెళ్లారని అనుచరులు చెబుతున్నారు.

## కెపి కి సీటు కన్ఫర్మ్

అన్నా రాంబాబు కూడా తిరిగి గిద్దలూరు నుంచి పోటీ చేసే అవకాశం ఉంది. ఈ రెండుసీట్ల వ్యవహారం బాలినేని తో ముడిపడి ఉండటమే ఇందుకు కారణం అని అందరికీ తెలిసిందే. ఆయన పార్టీ వీడి పోయిన తరువాత ఈ రెండు సీట్ల వ్యవహారం కొలిక్కి వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి బాలినేని బయటకు పోతే, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో అనే అంశంపై చర్చ జరుగుతుంది.

## ఆ పత్రిక అబద్దాల విష పుత్రిక

వచ్చే ఎన్నికల్లో అన్న మంచి మెజార్టీతో గెలవడం ఖాయమని తెలియజేశారు.అధికార పార్టీ పత్రిక చివరకు టాయిలెట్ పేపర్ కు కూడా పనికిరాదని అందుకే ఉచితంగా పంపిణీ చేస్తున్నారని ఆ పేపర్ ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు రాయడం దానికి అలవాటేనని తెలియజేశారు.చివరకు సొంత చెల్లిని కూడా ఇంటి నుండి గెంటేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుంది అని అన్నారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో వైసిపి నాయకులకు చుక్కలు కనబడుతున్నాయి అన్నారు.చంద్రబాబు నాయుడు " రా కదలిరా " సభలకు జనాలు లక్షలాదిగా తరలి వస్తున్నారని, దాంతో వైసీపీ నాయకులకు మైండ్ బ్లాంక్ అయ్యింది అని తెలిపారు.పదుల సంఖ్య లో వైసీపి ఎమ్మెల్యే లు, ఎంపీ లు తెలుగుదేశం పార్టీ లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు.ఇక వైసీపీ పని అపోయిందని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే నని అన్నారు.ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, కొప్పుల శ్రీనివాసులు, మౌలాలి, ఆలంపల్లి శ్రీనివాస్, ఖాన్, కనిగిరి బాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బి సి భవన్ లో మహాత్మా గాంధీ వర్ధంతి



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక బీసీ భవన్ లో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా సంఘ సభ్యులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్రం సాధించడం కోసం అహింసా మార్గంలో బ్రిటిష్వారిని ఈ దేశం నుండి తరిమికొట్టిన మహానుభావుడు అని వారి యొక్క స్ఫూర్తితో ఎన్ని శతాబ్దాలు అయినా భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పౌరుడు ముందుకు నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శారదా, రంగస్వామి గౌడ్,చక్కా సత్యనారాయణ, తూంపాటి ఆంజనేయులు,సీనియర్ బీసీ నాయకులుమంగమూరి పోలయ్య యాదవ్ దూదేకుల ఆదాం సాహెబ్, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కే అబ్రహం రాజ్ కుమార్ నాగం, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### - ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు





అగ్ని,న్యూస్,మార్కాపురం:ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా జాగ్రత్తగా గమ్యస్థానం చేరుకోవాలని ఆర్ టి ఓ అమర్ నాయక్ తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ టి ఓ అమర్ నాయక్ పాల్గొని ఆటో డ్రైవర్లకు, ప్రైవేట్ పాఠశాల బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ టి ఓ మాట్లాడుతూ వాహన దారులు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలే జరగవని, ముఖ్యంగా యువకులు ఇటీవల మార్కెట్లోకి వస్తోన్న అధునాతన పరిజ్ఞానం తో కూడిన బైక్ లపై అధిక వేగంతో వెళ్తూ ప్రమాదాలకు గురవుతూ ఇతరులను సైతం ప్రమాదాలకు గురి చేస్తూ వారి తల్లిదండ్రులకు, అవతలి వారి కుటుంబానికి సైతం శోకాన్ని మిగుల్చుతున్నారని అన్నారు.అలాగే తల్లి దండ్రులు సైతం మైనారిటీ తీరని తమ పిల్లలకు వాహనాలను ఇస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, గ్రామాలలో వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళేటపుడు వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, అధిక జన సంచారం ఉన్నచోట వాహనాలు నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా అందరూ నడుచుకోవాలని కోరారు.అనంతరం ఆర్టీవో కార్యాలయం వద్ద ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.



## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడికి ఘన సత్కారం



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మార్కాపురం ఎంపీడీవో తోట చందన, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, అగ్ని స్టాఫ్ రిపోర్టర్ గుమ్మా నాగార్జున, చింతకుంట్ల అశోక్, మండ్ల ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## కమల కాన్సెప్ట్ స్కూల్ లో గాంధీ వర్ధంతి




అగ్ని న్యూస్,మార్కాపురం: కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. పీ.పుల్లయ్య గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్ముడు చేసిన త్యాగాలను, గుర్తు చేశారు. గాంధీజీ అవలంబించిన అహింస, సత్యం, ధర్మం, సర్వమత సమ్మేళనం, మొదలయిన అలవాట్లను విద్యార్థులు చిన్న నాటి నుండే అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో చిన్నారులు గాంధీజీ యొక్క జీవిత చరిత్ర విశేషాలను గూర్చి వివరించడం, గాంధీజీ యొక్క వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని మహాత్మునికి ఘనమైన నివాళులర్పించారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి





అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక జడ్ పి బాలికల పాఠశాలలో వాసవి క్లబ్ యూత్ మార్కాపురం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంను పురస్కరించుకొని స్వచ్ఛ భారత్ అనే అంశం పై వ్యాస రచన కార్యక్రమం నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన నలుగురు విజేతలకి సిల్వర్ మెమొంటోస్ ని బహుమతిగా వాసవి క్లబ్ యూత్ తరుపున అందజేశారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమం కి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కే సీజీఫ్ బైసాని వి యన్ శ్రీను, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ వి యన్ గోల్డ్ కే సి జి ఎఫ్ సూరే ఉమాదేవి, వి యన్ వుటుకూరి భాగ్యలక్ష్మి , ఆర్ సీ పోలేపల్లి లక్ష్మీనారాయణ,జడ్ సి నారాయణ మ్ వెంకటేశ్వర్లు, స్కూల్ ప్రిన్సిపాల్, కమిటీ సభ్యులు వై ప్రసాద్, ఏ రఘు, ఐ ప్రదీప్,వి రమేష్,రాజేష్, మల్లికార్జున, కే నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## హెచ్ యం ను సన్మానించిన వై కా పా నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: జిల్లా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డిని వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు11వ వార్డు ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్, కౌన్సిలర్లు మారంరెడ్డి కృష్ణారెడ్డి, షేక్షావలి, కో ఆప్షన్ సభ్యులు మయూరి కాసిం లు, హెచ్ యం చంద్ర శేఖర రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.




## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన

## నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థి



అగ్ని న్యూస్,మార్కాపురం: నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ( నైస్ ) నందు శిక్షణ పొందిన దూదేకుల ఖాదర్ వలి  యం టి ఎస్ ఉద్యోగానికి ఎంపికైనట్లు నేతాజీ ఇన్స్టిట్యూట్ గౌరవ సలహాదారులుకొత్తేర్వ కాశీరెడ్డి తెలిపారు. ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈ ఎస్ ఐ సి)వారు విడుదల చేసిన మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (యం టి ఎస్)  మాత్రమే కాక  కేవలం ఒక సంవత్సర వ్యవధి లో ఖాదర్ వలి కి ఇది మూడో ప్రభుత్వ ఉద్యోగం కావడం గమనార్హమని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన ఖాదర్ వలి మాట్లాడుతూ పట్టుదలతో చేసిన ప్రయత్నం, దానికి వెన్నుదన్ను గా ఉన్న నేతాజీ ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం వల్లనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారక్, శేషు, రమణారెడ్డి, గౌతమ్, వీరభద్రారెడ్డి, ఫణి కుమార్, ఫణింద్రారెడ్డి, విద్యార్థులు విజేతకి అభినందనలు తెలిపారు.

## జోరుగా సాగుతున్న

# వెలిగొండ ప్రాజెక్ట్ పాదయాత్ర





అగ్ని న్యూస్,మార్కాపురం:  వెలిగొండ ప్రాజెక్ట్ కోసం ,ప్రత్యేక జిల్లా కోసం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్  ఇమ్మడి కాశీనాథ్  తలపెట్టిన పాదయాత్ర పట్టణం నుంచి మూడవ రోజు నాగిరెడ్డిపల్లి, మర్రిపాలెం, చౌటపల్లి, ఏదురాళ్లపాడు, గ్రామాల మీదుగా కొనకనమిట్ల గ్రామానికి చేరుకుంది. ఈ పాదయాత్రలో జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా, జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారు అని విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే, అబద్ధాలు చెప్పడం వైకాపా నాయకులకు మాత్రమే సాధ్యం అవుతుంది అని అన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే   only soft copy







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)